సత్యమేవ జయతే

సాక్షి



'నిరుపేదలకు పట్టెడన్నం దొరికేటట్లు చేయడం ప్రభుత్వ ధర్మం, అందుకు ఎన్ని కోట్లు ఖర్చయినా వెనుకాడకూడదు'

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

# బైలారస్‌లో ఎంబీబీఎస్ అవకాశాలు

అక్కయ్యపాలెం : బైలారస్ యూనివర్సిటీలో వైద్య విద్యను తక్కువ ఖర్చుతో పూర్తిచేయవచ్చని గొమెల్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ సీఈవో వి.ఆర్.రామ్ అన్నారు. అక్కయ్యపాలెం లోని ఆర్.కె.మీడియా హౌస్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రతి ఏటా లక్ష మంది విద్యార్థులు ఎంసె ట్ ఎంట్రన్స్ రాస్తున్నారని, రెండు రాష్ట్రాలలో కేవలం ఏడు వేల ఎంబీబీఎస్‌సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. దీంతో వైద్యవిద్యని అభ్యసించడానికి విదేశాలు వెళ్తున్నారని, మిగతా దేశాలతో పోల్చితే బైలారస్(యూరోప్) స్టేట్ యూనివర్సిటీలో ఆరు సంవత్సరాలకు రూ. 21లక్షలు ఖర్చు అవుతుందన్నారు. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మెరీనా మాట్లాడుతూ మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా సెమిస్టర్‌కు రూ.1.40 లక్షలు చెప్పున కూడా చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. పూర్తి భద్రత, ఉత్తమ ప్రమాణాల వైద్యవిద్య, సౌకర్యాలు, అందుబాటులో ఖర్చు బైలారస్ స్టేట్ యూనివర్సిటీ ప్రత్యేకతగా చెప్పారు. ప్రభుత్వ అజమాయిషీ, నియంత్రణలో బైలారస్ యూనివర్సిటీ వైద్య విద్యను అందజేస్తుం దన్నారు. వివరాలకు www.medicoabroad.in చూడవచ్చన్నారు.

19-July-2016, Tuesday

Event of Medico Abroad, Hyderabad, India